


గురువారం 18 జూన్ 2026 పేజీలు : 16

## రాష్ట్ర ఉత్తమ రక్త దాతకు గవర్నర్ అవార్డు



# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి



అధికారులు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : రాష్ట్ర ప్రధాన

సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి

## నకిలీ, నాణ్యతలేని విత్తనాలపై

# ఉక్కుపాదం

220 దుకాణాల తనిఖీ..18 మంది పై 7 కేసులు

రూ.10.20 లక్షల విలువైన 1,181 పత్తి విత్తన ప్యాకెట్లు స్వాధీనం

నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ల లైసెన్సుల రద్దు

రైతులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతాంగం ప్రస్తుతం విత్తనాలు నాటుతున్న నేపథ్యంలో నకి లీ, నాణ్యతలేని, నిషేధిత వి త్తనాల విక్రయాలను అరిక ట్టేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులను మోసగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ముమ్మర తనిఖీలుని ర్వహిస్తున్నాయి





# కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు మూసివేసి అడ్డుకోవడం సరికాదు

సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేస్తాం

సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం వల్ల కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు

తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

## కవిత దిశానిర్దేశంలో పార్టీ కార్యక్రమాలు

**తెలంగాణ రక్షణ సేనలో చేరిన ఆదివాసీ నాయకులు**




**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మార్గదర్శకత్వంలో జిల్లాలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి కిరిమీల వినోద్ తెలిపారు. బుధవారం ఆసిఫాబాద్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో తిర్యాని మండలానికి చెందిన పలువురు ఆదివాసీ నాయకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని కలిసిన వినోద్ పార్టీ సిద్ధాంతాలు, 'పాంచజన్యం' లక్ష్యాలను వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి, సామాజిక న్యాయం అంశాలపై పార్టీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అశోక్, మోహిన్, దుర్గం శ్యారావు, సాయి, అరుణ్, ఆత్రం వినోద్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. తిర్యాని మండలానికి చెందిన రాము పటేల్, కేషన్ పటేల్, పూజారి సహా పలువురు నాయకులు ఈ సందర్భంగా పార్టీలో చేరారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీ

**ప్రభుత్వ పాఠశాలల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ కోలే జ్యోతి**



**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని జైత్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (జైత్‌పూర్ కాలనీ)లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులను జైత్‌పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కోలే జ్యోతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు, పోషకాహార భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులందరూ ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంటి వద్ద కూడా క్రమం తప్పకుండా చదివేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంధాని కాంప్లెక్స్ సీఆర్పీ దుర్గం సందీప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధ, గ్రామ నాయకులు కోలే పత్రు, జాబోరే తిరుపతి, కోలే సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది

**: శ్యామ్ నాయక్**

**ఆసిఫాబాద్, జూన్ 17 ప్రజా జ్యోతి** విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యామ్ నాయక్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని జనక్క పూర్ 1వ వార్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్,



మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నిజాం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలను అందజేసి వారి విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ కట్టడాలపై రాజంపేట పంచాయతీ కొరడా

## అభివృద్ధి పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాల కూల్చివేత

**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** గ్రామ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రాజంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు చేపట్టింది. అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కొన్ని అక్రమ నిర్మాణాలను మంగళవారం అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రా పోచయ్య ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గులాం జావిద్, నిర్మల, నానయ్య, కొమరం వేణు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ సెక్రటరీ సాయి, బిల్ కలెక్టర్ నాగేంద్రతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది కూల్చివేత కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బుర్రా పోచయ్య మాట్లాడుతూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిబంధనల అమలు తప్పనిసరి అని అన్నారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే అక్రమ నిర్మాణాలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి అక్రమ కట్టడాలను సహించబోమని, గ్రామాభివృద్ధే తమ



ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పంచాయతీ చేపట్టిన ఈ చర్యను గ్రామస్తులు స్వాగతిస్తూ, అభివృద్ధి కోసం తీసుకున్న మంచి నిర్ణయమని అభినందించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఇటువంటి చర్యలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న మడే రాజేష్

**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన మడే రాజేష్‌కు ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. సమాజంలోని పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించడం, అలాగే కోవిడ్ మహమ్మారి సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారం ప్రదానం చేశారు. రాజేష్ చేసిన సేవలను గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్, స్ఫూర్తి అకాడమీ సంస్థలు సంయుక్తంగా ఈ గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. హైదరాబాద్‌లోని బొగ్గులకుంట సరస్వత పరిషత్‌లో గత సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో డాక్టర్ గూడూరు చిన్నారెడ్డి, యాదగిరి గౌడ్, సరిత చేతుల మీదుగా రాజేష్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, గౌరవ డాక్టరేట్ రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు



చేపట్టి సమాజానికి మరింత సేవ చేస్తానని తెలిపారు. మడే రాజేష్‌కు ఈ గౌరవ డాక్టరేట్ రావడంతో గ్రామస్తులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**




**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్మాణ పనులు చేపట్టాలని, నిర్మాణ సామగ్రి నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న వసతులు, విద్యా సదుపాయాలు, భోజన ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్న ఆయన, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల కూడా శ్రద్ధ చూపాలని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు, అకడమిక్ రికార్డులు, ఇతర పరిపాలన సంబంధిత పత్రాలను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థుల అభ్యాస స్థాయిలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, క్రమశిక్షణ, నాణ్యమైన బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా వంటగది, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గదులు తదితర సౌకర్యాలను పరిశీలించి విద్యార్థినుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## కుమ్మర సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడిగా కోడూరి చంద్రయ్య



**జన్నారం,జూన్17(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడిగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన కోడూరి చంద్రయ్యను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోడూరి చంద్రయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడుగా నియమించినందుకు అధ్యక్షుడు ఆకారపు మోహన్, రాష్ట్ర కన్వీనర్ ఏనుగు తల యాదగిరి, కోకన్వీనర్ అమరాబాదే సారంగపని మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు రుణపడి ఉంటానని, త్వరలోనే గ్రామ కమిటీలు, మండల కమిటీలు కూడా ఏర్పాటు చేస్తానని అన్నారు. కుమ్మరుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**పాత మంచిర్యాల అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి**





**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కోరారు. పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బుధవారం ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవల నిర్వహణ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందితో సమావేశమై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ప్రస్తుతం ముమ్మరంగా కొనసాగుతున్నందున వైద్యులు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల నిల్వలను పరిశీలించి సమీక్ష నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లలో మందుల నిల్వలు, రోజువారీ వినియోగ వివరాలు, వైద్య శిబిరాలకు పంపిణీ చేస్తున్న వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ-ఔషధి కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్‌లో మందుల నిల్వలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, మందుల గడువు తేదీలను పరిశీలిస్తూ నాణ్యమైన మందులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్ల వినియోగాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని రకాల వ్యాక్సిన్లు తగినంత నిల్వలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, పిల్లలకు వ్యాక్సినేషన్ అందించే రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, కేంద్రానికి వచ్చే వారికి కూర్చునే సౌకర్యం, తాగునీటి సదుపాయం కల్పించాలని తెలిపారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని, వ్యాక్సిన్ అందుబాటులో ఉన్న వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు .అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ అందిస్తున్న సేవలను పరిశీలించి, పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను తెలుసుకొని వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అశోక్, డాక్టర్ స్నేహిత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సంబంధిత అధికారి శ్రీనివాస్ మరియు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసీటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఐసీటీ (ఇన్‌స్ట్రక్టర్ కంప్యూటర్ టీచర్స్) ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని గిరిజన హాస్టల్స్ ఐసీటీ ఉద్యోగుల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెలిశాల కృష్ణమాచారి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐసీటీ ఉద్యోగుల జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అభివృద్ధి అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఖాజాకు ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21న హైదరాబాద్‌లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఐసీటీ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఐసీటీ ఉద్యోగులకు గత నెల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు కనీస వేతనం రూ. 26 వేలుగా నిర్ణయించాలని కోరారు.ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు, కంప్యూటర్ టీచర్లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని, పాత ఉద్యోగులకు అన్యాయం చేసే చర్యలను విరమించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సదస్సులో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుర్సెంగా జాలిమ్ షావ్, కోశాధికారి సోయం తిరుపతి, నాయకులు ఈశ్వరి, శారద, నగేశ్, అడ భీంరావు, పంద్రం జంగు తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కా? వ్యాపారమా? ఫీజు దోపిడీపై కార్పొరేట్ విద్యాసంస్థలకు హెచ్చరిక

## ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో "కార్పొరేట్ హఠావో బడ్జెట్ పాఠశాల బచావో" పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం



**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** విద్యను హక్కుగా చూడాలా లేక వ్యాపారంగా మార్చాలా అనే అంశంపై ప్రభుత్వాలు ఆలోచించా లని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు. ఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో "కార్పొరేట్ హఠావో బడ్జెట్ పాఠశాల బచావో" పేరుతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ హర్ష డిగ్రీ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమావేశంలో రంగు రాజేశం, ఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొందరు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు, తల్లిదండ్రులను అధిక ఫీజుల రూపంలో దోపిడీ చేస్తున్నాయని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజుల పేరుతో రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేయడమే కాకుండా, ఇతర రకాల ఛార్జీల పేరుతో ప్రతి విద్యార్థి నుంచి వేల నుంచి లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని విమర్శించారు. అదే విధంగా ఏసీ, ఐఐటీ, నీట్ తదితర పేర్లతో ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థలు విద్యను అందించే కేంద్రాలుగా ఉండాల్సింది పోయి, పుస్తకాలు, యూనిఫాంలు, ఇతర సామగ్రి విక్రయించే వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడీ కొనసాగిస్తే కార్పొరేట్ యాజమాన్యాలపై విద్యార్థి ఉద్యమాలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కొన్ని ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థలు అధికారుల అండతో వ్యవహరిస్తూ, ప్రశ్నించే వారిపై కేసులు పెట్టిస్తామని బెదిరింపులకు దిగుతున్నాయని ఆరోపించారు. విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలతో ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, బీఆర్ఎస్వీ నాయకులు నక్క తిరుపతి, జనసేన నాయకులు ప్రకాష్, నీరటి రాకేష్, జాబు ఆశిష్, మణిచరణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి. జనక్ ప్రసాద్ బీనాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు

## పాల్గొన్న శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ నాయకులు, శ్రేణులు, కార్మికులు






**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ గారు మరియు శ్రీమతి బీనాదేవి ల వివాహ వార్షికోత్సవ వేడుకలను శ్రీరాంపూర్ ఐఎన్టీయూసీ నాయకులు, శ్రేణులు, కార్మికులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులకు హార్దిక శు భాకాంక్షలు తెలియజేశారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టిన ఐఎన్టీయూసీ నాయకులు శ్రీరాంపూర్‌లోని సాయి దృష్టి అంధుల పాఠశాల మరియు ఆశ్రమంలోని బాలబాలికలు, వృద్ధులకు అల్పాహారం అందించడంతో పాటు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాలబాలికల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ, డాక్టర్ బి. జనక్ ప్రసాద్ , శ్రీమతి బీనాదేవి లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో నిండి, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితాన్ని చిరకాలం కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీమతి బీనాదేవి ఎల్లప్పుడూ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ కు అండగా నిలుస్తూ, ఆయన ట్రేడ్ యూనియన్ నాయకుడిగా సింగరేణి కార్మికులకు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా రాష్ట్ర కార్మికులకు అందిస్తున్న సేవలకు మద్దతుగా నిలుస్తున్నారని కొనియాడారు. వారి దాంపత్య జీవితం ఇలాగే ఆనందంగా కొనసాగుతూ మరెన్నో వివాహ వార్షికోత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర నాయకులు సిహెచ్. భీమ్‌రావు, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, డా. ఏనుగు రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ హరిత ఆకస్మిక తనిఖీ

### రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశం



**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, వైద్యులు మరియు సిబ్బంది బయోమెట్రిక్ హాజరు నమోదులను పరిశీలించారు. అలాగే చికిత్స పొందుతున్న రోగులను కలుసుకుని వైద్యులు అందిస్తున్న సేవలు, పాలు, బ్రెడ్, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఆసుపత్రి వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మారుమూల గిరిజన గ్రామాల నుంచి చికిత్స కోసం వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతిరోజూ ఆసుపత్రిలో సేవలు పొంది డిశ్చార్జ్ అవుతున్న రోగుల వివరాలను నమోదు చేస్తున్న రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, ఆసుపత్రి బయట రహదారిపై ఉన్న మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ జీవన్ జ్యోతి బీమా చేసుకోవాలి: కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్, జూన్ 17 ప్రజా జ్యోతి** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తపాలా శాఖ ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో చేరి బీమా రక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ కె. హరిత సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జీవన్ జ్యోతి బీమా లబ్ధిదారుల కుటుంబాలకు బీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెజ్జూర్ మండలం మొగవెల్లి గ్రామానికి చెందిన సిహెచ్. లక్ష్మి మరణించడంతో నామినీ పెంటు బాయికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేసినట్లు తెలిపారు. అలాగే అదే గ్రామానికి చెందిన కనక కమల రాయల్ సుందరం పథకం కింద రూ.565 ప్రీమియంతో బీమా చేయించుకోగా, పాముకాటుతో మరణించడంతో ఆమె కుమారుడు కనక సుధాకర్‌కు రూ.10 లక్షల బీమా చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు. తపాలా శాఖలో సంవత్సరానికి కేవలం రూ.565 ప్రీమియం చెల్లించి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో చేరవచ్చని, 18 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తపాలా శాఖ సీనియర్ మేనేజర్ కొట్టే శ్రీనివాస్, మేనేజర్ సాగర్, రాయల్ సుందరం కంపెనీ రీజనల్ మేనేజర్ ధన్‌రాజ్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్/టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సంఖ్య 65 వేల నుంచి 40 వేల వరకు తగ్గింది

## వారి హయాంలో ఒక కొత్త బొగ్గు గనిని కూడా ప్రారంభించలేదు

## ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు

**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్/టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సంఖ్య 65 వేల నుంచి 40 వేల వరకు తగ్గిందని ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు విమర్శించారు. వారి పాలనలో ఒక్క కొత్త బొగ్గు గనిని కూడా ప్రారంభించలేదని ఆరోపించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ-1 గనిపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బైబాట (గేట్ మీటింగ్) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ, ఒకప్పుడు సింగరేణి సంస్థ రూ.11,500 కోట్ల మిగులు నిధులతో ఉండగా ప్రస్తుతం రూ.50 వేల కోట్లకు పైగా బకాయిల భారంలోకి వెళ్లిందన్నారు. దీనికి బీఆర్ఎస్/టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణమని ఆరోపించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎండీఆర్ చట్టం కారణంగా తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు సింగరేణికి దక్కకుండా పోయాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి జరుగుతోందని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితిని 35 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాలకు పెంచడం, కార్మికులకు ప్రమాద బీమాను రూ.1.50 కోట్లకు పెంచడం, సహజ మరణ బీమాను రూ.10 లక్షలకు వర్తింపజేయడం, పదవీ విరమణ పొందిన కార్మికులకు కూడా రూ.30 లక్షల ప్రమాద బీమా వర్తింపజేయడం వంటి కీలక నిర్ణయాలు కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాయన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి లాభాల్లో వాటా ఇప్పించిన ఘనత కూడా ఐఎన్‌టీయూసీ యూనియన్‌కే దక్కుతుందని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు, వైద్య సదుపాయాలు, వసతి సౌకర్యాల కల్పన కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటు, ఎక్స్‌టెన్షన్ గనుల




పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్మికుల అలవెన్సులపై చెల్లిస్తున్న ఆదాయపన్నును రీయింబర్స్ చేయించే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు .మారు పేర్లు, కోర్టు కేసులు వంటి పెండింగ్ సమస్యలను కూడా త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా కార్మికుల సొంత ఇంటి పథకం అమలుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని వివరించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయ మర్యాదలను పాటించాలని, అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలని, లేని పక్షంలో కార్మిక క్షేత్రంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. డాక్టర్ బి. జనక్ ప్రసాద్ సారథ్యంలో ఐఎన్‌టీయూసీ యూనియన్ సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శ్రీరాంపూర్ పర్యటన సందర్భంగా 335 మంది డిపెండెంట్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం ఐఎన్‌టీయూసీ కృషికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, కలవేణి శ్యామ్, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, వెంకటేశ్వర్లు, పిట్ కార్యదర్శి పి. శ్రీధర్, సెంట్రల్ నాయకులు రావుల అనిల్, బ్రాంచ్ నాయకులు ఎం. వెంకటేష్, ఎంబడి తిరుపతి, నాయకులు జొన్నల కుమార్, ఇ. నరసింహ స్వామి, కార్మికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితురాలికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మరోసారి చాటిచెప్పారు. నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా సహాయ సహకారాలు అందించడంలో ఆయన నిరంతరం ముందుంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న కొత్త కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఎన్. సౌమ్య కుటుంబానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అండగా నిలిచారు. బాధితురాలి పరిస్థితిని తెలుసుకున్న వెంటనే స్పందించిన ఆయన, ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్స కోసం రూ.2 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి అవసరమైన సమయంలో ఆదుకుంటూ ఎమ్మెల్యే ప్రజా సేవలో ముందుంటున్నారని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం: సుగుణక్క



**ఆసిఫాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామానికి చెందిన కోట పద్మ--భీమయ్య దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు శాశ్వత గృహ వసతి కల్పించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, డీసీసీ ఉపాధ్యక్షులు ప్రకాశ్‌రావు, డీసీసీ అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, మండల అధ్యక్షుడు కిషన్ గౌడ్, నాయకులు సోమశేఖర్, ఐఎన్‌టీయూసీ ప్రకాశ్, మహేష్ రెడ్డి, సాంబ గౌడ్, పర్వత్ సాయి, ఉప సర్పంచ్ దుర్గం తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బలరాం నాయక్, లింగంపల్లి ప్రభాకర్, సురేందర్ రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం తిరుపతి, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ఖానాపూర్ కోర్టులో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు

**న్యాయవాద సలహా సభ్యులుగా**

**జి నరేంద్రనాథ్ ఎస్ కె షబ్బీర్ పాషాల నియామకం**



**ఖానాపూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి )** జాతీయ న్యాయ సేవ సంస్థఆదేశాల మేరకు జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ నిర్మల్ ఖానాపూర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పరిధిలో పెండింగ్లో ఉన్న ఫ్రీ లిటిగేషన్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్ ఏర్పాటు జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు దీనికి నిర్మల్ శ్రీశ్రీఅదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ శ్రీమతి బి నికిత అధ్యక్షతన జరగనుంది దీనికి న్యాయవాదసలహా సభ్యులుగా ఖానాపూర్ పట్టణకు చెందిన అడ్వకేట్స్ జి నరేంద్రనాథ్ ఎస్.కె షబ్బీర్ పాషాలను నియమించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు లోక్ అదాలత్ ల ద్వారా పెండింగ్లో ఉన్న కేసులు తక్కువ వ్యయంతో పరస్పర అంగీకారంతో రాజీకూర్చి కేసులు పరిష్కరించుకునేందుకు కక్షిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని న్యాయవాదులు కోరారు

# సీఎంపీఎస్ 1998 సవరణలతో అందరికీ రూ.1,000 కనీస పెన్షన్ వర్తించడం లేదు

## మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**సారంగాపూర్,జూన్ 17,ప్రజా జ్యోతి** మండలంలోని సర్పంచ్‌ల సమక్షంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు.నూతన కార్యవర్గంలో మంతెన గంగారెడ్డి అధ్యక్షులుగా, కునేరు భూమన్న గౌరవ అధ్యక్షులుగా, కరిపే రవలి విలాస్ ప్రధాన కార్యదర్శిగా, జాదవ్ దిలీప్ ఉపాధ్యక్షులుగా, ఆడే పంచి బాయి దిలీప్ మీడియా ఇంచార్జ్‌గా, రాథోడ్ గవస్కర్ కోశాధికారి గా ఎన్నికయ్యారు.నూతన అధ్యక్షులు మంతెన గంగారెడ్డి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడతామని అన్నారు.గౌరవ అధ్యక్షులు కునేరు భూమన్న సర్పంచ్‌లందరూ ఐక్యంగా ఉండి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

## మాదాపూర్ సర్పంచ్ షేక్ ఇమ్రాన్ కి ఘన సన్మానం



**ఇచ్చోడ, జూన్ 17, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం మాదాపూర్ గ్రామ సర్పంచ్ షేక్ ఇమ్రాన్ అరుదైన గౌరవం అందుకున్నారు. మం గళవారం హైదరాబాద్‌లోని ర వీంద్రభారతిలో బీసీ టైమ్స్ బీసీ సమాజ్' సంయుక్త ఆధ్వ ర్యంలో ఆయనకు ఘన సన్మా నం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెలిచిన బీసీ ముస్లిం సర్పంచులను ప్రోత్స హించేందుకు నిర్వహించిన ఆత్మీయ అభినందన సత్కారం' కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్రాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, పలువురు ప్రముఖులు ఆయనను అభినందిస్తూ సత్కరించి, జ్ఞాపిక ను అందజేశారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ కన్సర్ట్ స్కూల్ ఇంగ్లిష్ మీడియం ని ప్రారంభించిన ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ టౌన్, జూన్ 17, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి శిశుమందిర్ కన్సర్ట్ స్కూల్ ఇం గ్లిష్ మీడియంని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు గాదె శంకర్, స్థానిక బిజెపి నాయకులు, పార్టీ కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

### స్పష్టత

### రూ.1,000 పొందని సింగరేణి రిటైర్డ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరు చేయాలి




**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** బొగ్గు గని కార్మికుల కోసం అమలులో ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 (సీఎంపీఎస్--1998) కు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ చేసిన సవరణల ప్రకారం మార్చి--2024 నుంచి కనీస పెన్షన్‌ను రూ.350 నుంచి రూ.1,000కు పెంచినప్పటికీ, ఈ పెంపు అన్ని రిటైర్డ్ కార్మికులకు వర్తించడం లేదని ,చట్టంలో పొందుపరిచిన అర్హత నిబంధనల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని అధికారులు స్పష్టం చేస్తున్నారు 8, మార్చి , 2024 న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం సవరణలు అమల్లోకి వచ్చినప్పటికీ, అన్ని కేటగిరీల పెన్షనర్లకు సమాన ప్రయోజనం లభించడం లేదు. ముఖ్యంగా సేవా కాలం, పెన్షన్ నిధి లోటు, ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ పరిమితులు ప్రధాన కారణాలుగా అధికారులు చెబుతున్నారు. సవరించిన నిబంధనల ప్రకారం కార్మికుడు కనీసం 30 సంవత్సరాల పెన్షనబుల్ సర్వీస్ పూర్తి చేసి సూపర్ యాన్యుయేషన్ వయస్సులో పదవీ విరమణ చేసినప్పుడే రూ.1,000 కనీస పెన్షన్‌కు అర్హత పొందుతారు. 30 సంవత్సరాల కంటే తక్కువ సేవ చేసిన వారికి ఈ పెంపు వర్తించదు. వారి పెన్షన్ పాత విధానం ప్రకారమే సేవా కాలాన్ని ఆధారంగా చేసుకుని కొనసాగుతుంది. విధుల్లో ఉండగా శాశ్వత వైకల్యానికి గురైన కార్మికుల విషయంలో కనీసం 10 సంవత్సరాల సేవ పూర్తయి ఉండాలి. ఈ అర్హత లేకపోతే రూ.1,000 కనీస డిసేబుల్‌మెంట్ పెన్షన్ వర్తించదు. కుటుంబ పెన్షన్ విషయంలో కూడా పరిమితులు ఉన్నాయి. మరణించిన కార్మికుడి భార్య లేదా భర్తకు మాత్రమే రూ.1,000 కనీస పెన్షన్ వర్తిస్తుండగా, పిల్లలు లేదా అనాథల కేటగిరీకి ఈ పూర్తి పెంపు వర్తించడం లేదు. వారికి పాత విధానం ప్రకారమే తక్కువ మొత్తంలో పెన్షన్ అందుతోంది. మార్చి--2022 నాటికి నిర్వహించిన యాక్చురియల్ వాల్యుయేషన్‌లో కోల్ మైన్స్ పెన్షన్ నిధిలో గణనీయమైన ఆర్థిక లోటు ఉన్నట్లు తేలిందని, అందువల్ల అందరికీ సమానంగా పెన్షన్ పెంపు అమలు చేయడం సాధ్యం కాలేదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పెన్షన్ నిధికి అందిస్తున్న కాంట్రిబ్యూషన్ ఇప్పటికీ పాత వేతన పరిమితి రూ.1,600 ఆధారంగానే కొనసాగుతుండటంతో నిధిపై అదనపు భారం పడుతోందని, కార్మికుల వేతనాలు పెరిగినా ప్రభుత్వ వాటా పెరగకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోందని బొగ్గు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసినప్పటికీ రూ.1,000 కనీస కోల్ మైన్స్ పెన్షన్ పొందలేకపోతున్న రిటైర్డ్ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి వృద్ధాప్య ఆసరా పెన్షన్ రూ.2,016 మంజూరు చేయాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న తెలంగాణా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల కనీస పెన్షన్‌కు నోచుకోని వేలాది మంది రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా, మనోధైర్యం కలుగుతుందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు.

## నకిలీ విత్తన వ్యాపారులపై పోలీసుల ఉక్కుపాదం

### నకిలీ పత్తి విత్తనాల విక్రేతపై పీడీ చట్టం అమలు




**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలకు పాల్పడు తున్న వ్యక్తిపై పోలీసులు పీడీ (ప్రివెంటివ్ డిటెన్షన్) చట్టాన్ని అమలు చేశారు. ఈ మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామానికి చెందిన వూస సుబ్బారావు, రామగుండం కమిషనరేట్ పరిధిలోని తాండూర్, భీమిని, భీమారం, బెల్లంపల్లి-2 టౌన్, తాళ్లగురిజాల, నెన్నెల, చెన్నూర్ మండలాల్లో ఏజెంట్లను నియమించుకొని నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ ఏడాదిలోనే వూస సుబ్బారావుపై రెండు కేసులు నమోదయ్యాయని, సులభంగా డబ్బు సంపాదించేందుకు అక్రమ మార్గాలను అనుసరిస్తున్నట్లు విచారణలో తేలిందని పేర్కొన్నారు. తాండూర్ సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్ నిందితుడికి పీడీ ఉత్తర్వులు అందజేసి చర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, వూస సుబ్బారావు 2021 నుంచి 2025 వరకు గత ఐదు సంవత్సరాలుగా నకిలీ పత్తి విత్తనాల రవాణా, నిల్వ, విక్రయాలకు సంబంధించిన పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వెల్లడించారు. 2021 జూన్ 10న కూడా అతనిపై పీడీ చట్టం అమలు చేయగా, దానిని ప్రభుత్వం ధృవీకరించినట్లు తెలిపారు. పీడీ చట్టం అమలైన తర్వాత కూడా తన వైఖరిని మార్చుకోకుండా అదే తరహా నేరాలకు పాల్పడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్, మంచిర్యాల జిల్లా, కొమురంభీం-ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో మొత్తం తొమ్మిది కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వివరించారు . ఆంధ్రప్రదేశ్ నుంచి నకిలీ విత్తనాలను తీసుకువచ్చి అమాయక రైతులకు అసలు విత్తనాలుగా నమ్మించి మోసం చేస్తున్నాడని, ఏడాది వ్యవధిలో రెండుసార్లు పట్టుబడినట్లు వివరించారు. నకిలీ విత్తనాల అక్రమ వ్యాపారం చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చుకోకుండా కొనసాగితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ చట్టాన్ని అమలు చేస్తామని సీపీ హెచ్చరించారు. నకిలీ విత్తనాల తయారీ, అక్రమ సరఫరాకు పాల్పడిన నిందితుడిపై పీడీ చట్టం అమలుకు కృషి చేసిన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, తాండూర్ సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్‌లను సీపీ అభినందించారు.

## గిరిజనుల పునరావాస సమ స్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)** ఆదివాసి గిరిజనుల పునరా వాస సమస్యలు పరిష్కారా నికి ప్రత్యేక చర్యలు తీసుకుం టామని ఐటిడిఏ ప్రాజెక్టు అధి కారి మంద మకరందు అన్నా రు.బుధవారం ఉదయం సమ గ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐ టిడిఎ) కార్యాలయ క్యాంపు లో కడెం మండలానికి చెందిన గోండు గిరిజనులతో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మంద మక రందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ పునరావా సానికి సంబంధించిన సమస్యలు, తాము అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూముల పరిస్థితి, భూముల హక్కులు, జీవనోపాధికి సంబంధించిన ఇబ్బం దులను ప్రాజెక్టు అధికారికి వివరించారు.గిరిజనుల సమస్యలను ఓర్పు తో విన్న ప్రాజెక్టు అధికారి, వారి వద్ద ఉన్న వినతి పత్రంలోని సంబంధిత అంశాలపై ఆరాతీశారు. ముఖ్యంగా పునరా వాస ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, సాగు భూ ముల గుర్తింపు, భూ హక్కుల అంశాలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మంద మకరందు మాట్లాడు తూ గిరిజనుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తతో పరిగణిస్తోందని అన్నా రు. గిరిజనులు వినిపించిన సమస్యలను ఉన్నతాధికారు ల దృష్టికి తీసుకెళ్తామని, జి ల్లా అటవీ అధికారి (డీఎఫ్ వో), జిల్లా కలెక్టర్, రెవెన్యూ డి విజనల్ అధికారి (ఆర్డీవో) త దితర సంబంధిత శాఖల అధి కారులతో సమన్వయం చేసు కుని సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడ తామని తెలిపారు.గిరిజనుల పునరావాసానికి సంబంధించి న అంశాలను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన అన్నారు.గిరిజనుల సంక్షే మం, వారి జీవన ప్రమాణాల మెరుగుదల, హక్కుల పరిర క్షణ కోసం ఐటిడిఎ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే గిరిజ నులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కార మారా లు వేగవంతం అవుతాయని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నివేదిక లను సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు పంపించ నున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ అధికారులు, సిబ్బంది, కడెం మండలానికి చెందిన గోండు గిరిజనులు, సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలి

**అధికారులు సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి**





**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రభుత్వ శాఖలు అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజలకు సమాచారాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి జిల్లా అధికారులకు సమాచార హక్కు చట్టం--2005 సమర్థవంతమైన అమలు, ప్రజలకు సమాచారాన్ని సకాలంలో అందించడం, చట్టంలోని నిబంధనలను ఖచ్చితంగా పాటించడం వంటి అంశాలపై బుధవారం అవగాహన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా. జి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే అత్యంత శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. ప్రజలకు సమాచారం అందించే విషయంలో అధికారులు చట్ట నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. చట్టం ప్రకారం సమాచార అభ్యర్థన వచ్చిన తర్వాత 30 రోజులలోపు సమాచారం అందించాల్సి ఉంటుందని, ఒకవేళ గడువు దాటితే సమాచారాన్ని ఉచితంగా అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజల సమస్యలను, దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరిష్కరించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల ప్రథమ అప్పీళ్ల అధికారులు (ఫస్ట్ అప్పిలేట్ అథారిటీస్), ప్రజా సమాచార అధికారులు (పీఐఓలు), సహాయ ప్రజా సమాచార అధికారులు (ఏపీఐఓలు)కు సమాచార హక్కు చట్టం--2005లోని ముఖ్యమైన నిబంధనలు, దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన కాలపరిమితులు, అప్పీళ్ల నిర్వహణ విధానం, సమాచారాన్ని అందించడంలో పాటించాల్సిన విధివిధానాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి అధికారి సమాచార హక్కు చట్టంలోని అన్ని నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, అందిన ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు చట్టాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా అత్యున్నత ప్రాధాన్యతతో అమలు చేయాలని సూచించారు. అలాగే కమిషన్ ముందు అప్పీళ్ల పరిష్కార సమయంలో ప్రజా సమాచార అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ అందించిన సలహాలు, సూచనలను జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో మరింత సమర్థవంతంగా పని చేసి ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న అప్పీళ్ల దరఖాస్తులను సమీక్షించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రజా సమాచార అధికారులు, మొదటి అప్పీలేట్ అథారిటీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ యజ్ఞంతో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పునఃప్రారంభం

**మంచిర్యాల, 17, జూన్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాలలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో బుధవారం గాయత్రీ యజ్ఞంతో పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, మంచి భవిష్యత్తు, సనాతన విలువల పెంపొందన కోసం గాయత్రీ యజ్ఞం నిర్వహించి పాఠశాల కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యురాలు శ్రీమతి అన్నపూర్ణ, విభాగ కార్యకారిణి సభ్యులు శ్రీ నరేంద్రుల చంద్రశేఖర్, సేవికా సమితి సభ్యురాలు శ్రీమతి శ్రీలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం కూడా ఎంతో అవసరమని వివరించారు.అలాగే తల్లిదండ్రులు, ఆచార్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గాయత్రీ యజ్ఞం అనంతరం విద్యార్థులకు ఆశీర్వచనాలు అందజేశారు.



పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించడం సంతోషకరమని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని ప్రధాన ఆచార్యులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు మూసివేసి అడ్డుకోవడం సరికాదు

సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేస్తాం

సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం వల్ల కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు

తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత







**మంచిర్యాల, 17, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు వస్తే అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేస్తామని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్ ) పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆయన మాట్లాడుతున్న తీరు కారణంగా పక్క రాష్ట్రాల నాయకులు తెలంగాణపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బుధవారం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన "బాయిబాట" కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని లోని 11 ఇంక్లైన్ కార్మికులతో గేట్ మీటింగ్ నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కార్మికులను కలిసేందుకు వస్తే గేట్లు మూసివేసి అడ్డుకోవడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీలను సింగరేణి కార్మికులు కలవకూడదా అని ప్రశ్నించారు. కార్మికులకు ఏ పార్టీ నాయకులతోనైనా మాట్లాడే హక్కు ఉందని పేర్కొన్నారు. అయితే సింగరేణి యాజమాన్యం పోలీసులను తీసుకొచ్చి తమను అడ్డుకోవడం బాధాకరమన్నారు. అసలు సింగరేణి క్యాంపస్‌లోకి పోలీసులే రావద్దని, కానీ వారిని తీసుకొచ్చారంటే అధికారులు ఎంత తప్పు చేసి ఉంటారో అర్థమవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, రాహుల్ గాంధీ కూడా సింగరేణి కార్మికులతో సమావేశాలు నిర్వహించలేదా అని ప్రశ్నించారు. వారి మాటలు నమ్మి కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం కార్మికులకు ఇస్తున్న గ్లౌజులు, షూస్, యంత్రాలు నాణ్యత లేకుండా పోయాయని, గనుల్లోకి వెళ్లే కార్మికులకు కనీసం సరైన ఆక్సిజన్ కూడా అందించడం లేదన్నారు. తాగునీరు, గాలి, ఇతర ప్రాథమిక సౌకర్యాల కల్పనలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరగడం వల్ల కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా అందే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. వీటన్నింటినీ ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, ప్రశ్నించడం తన తత్వమని తెలిపారు. తాను గత 20 సంవత్సరాలుగా సింగరేణి కార్మికులతో కలిసి పనిచేస్తున్నానని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కార్మికులతో కలిసి పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్‌తో మాట్లాడి కార్మికుల కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగాల కోసం చేసిన పోరాటంతో 19 వేల ఉద్యోగాలు వచ్చాయని, మహిళలకు కూడా సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. సింగరేణి అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. ఆఫీసర్లకే తమ హక్కుల పరిరక్షణ కోసం యూనియన్లు ఉన్నప్పుడు కార్మికులకు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. చిన్న చిన్న విషయాలకే మెమోలు జారీ చేస్తూ కార్మికులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు సూచించారు. మానవీయ కోణంలో ఆలోచించి కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ గౌరవాన్ని తగ్గించేలా మాట్లాడుతున్నారని కవిత విమర్శించారు. ఢిల్లీలో అప్పుల కోసం వెళ్తే అవమానిస్తున్నారని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి తన ఫోన్ ఎత్తడం లేదని చెప్పడం ఒక ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. ముఖ్యమంత్రి బేలగా మాట్లాడటం వల్లే పక్క రాష్ట్రాల నాయకులు తెలంగాణపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించినవారు ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయాలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. సింగరేణి భవిష్యత్తును కాపాడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరిన్ని బొగ్గు బ్లాకులు కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మూసుకుపోతున్న అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల్లో షాఫ్ట్‌లు ఏర్పాటు చేస్తే మరో 50 సంవత్సరాల వరకు ఉపయోగపడతాయని తెలిపారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్ కంటే అండర్ గ్రౌండ్ మైనింగ్ వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. సింగరేణి డబ్బులతో నిర్మించిన మెడికల్ కాలేజీల్లో కార్మికుల పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయించాలని, ప్రస్తుతం ఐదు శాతం కూడా అందడం లేదని ఆరోపించారు. కార్మికుల పిల్లల కోసం మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణిని కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని, కార్మికులు కష్టాల్లో ఉన్నప్పుడు తాము అండగా ఉంటామని తెలిపారు. కార్మికులను అధికారులు ఇబ్బంది పెడితే ఒక్క ఫోన్ చేస్తే వచ్చి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గోదావరిఖనిలోని సింగరేణి రాపిడ్ గ్రావిటీ వాటర్ ప్లాంట్‌ను కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, మాజీ మంత్రి బోడ జనార్దన్, టీఆర్ఎస్ నాయకులు, హెచ్ఎంఎస్ యూనియన్ కార్యకర్తలు దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా ప్రమోషన్ పొందిన చిక్యాల రత్నాకర్ రావు



**ఖానాపూర్ జూన్ 17 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో( ఎంపీఓ) మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న చిక్యాల రత్నాకర్ రావుకు ఎంపీడీవో గా ప్రమోషన్ పొందారు అనేక సంవత్సరాలుగా ఖానాపూర్ పాత తాలూకా కేంద్రంలో ఈవో పంచాయతీగా మున్సిపల్ కమిషనర్ గా, పెంబి ఎంపీడీవో గా ఖానాపూర్ ఎంపీడీవోగా ఇన్చార్జిగా చేసిన అనుభవంతో పాటు సుదీర్ఘ కాలంగా జూనియర్ అసిస్టెంట్ నుంచి వివిధ పదవుల్లో నిక్కాసైనా అయిన ఉద్యోగిగా పనిచేసి పేరుగాంచారు రిటైర్మెంట్కు కొద్ది నెలలే ఉన్న ఎంపీ ఓ రత్నాకర్రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అదిలాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు ఉన్నత స్థానం పొందడం పట్ల ఖానాపూర్ ప్రాంత ఉద్యోగులతో పాటు శ్రేయోభిలాషులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు

## ఆదివాసుల మధ్య ఛీచ్చు పె డుతున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

మైసం పేట్, రాంపూర్ గ్రామాల ఆదివాసులకు న్యాయం చె యాలి

ఐటిడిఏ పివో మంద మకరందుని కోరిన మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్య క్షులు సోయం బాపూరావు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 17, (ప్రజా జ్యోతి)** మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంతంగా జీవిస్తున్న ఆదివాసి గిరిజనుల మధ్య అటవీశాఖ అధికారులు చిచ్చు రేపుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు డిమాండ్ చేశారు.నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఉడుంపూర్ పంచాయితీ పరిధిలోని మైసంపేట్ పునరావాస గ్రామస్తులకు వ్యవసాయ భూములు హద్దుల విషయంలో ఘర్షణలో ఆదివా సులపై ఫారెస్ట్ అధికారులు మహిళలు అని చూడకుండా కట్టెతో తన్నడం సరైంది కాదని,ఆ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐటిడి ఏ పి వో మంద మకరం దుని రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఫారెస్ట్ అధికారులు కావాలనే ఆదివాసుల మధ్య చిచ్చు పెడుతున్నారని, అమాయక ఆదివాసులపై దాడులు చేస్తున్నార న్నారు. దాదాపు 20 మంది ఆదివాసులకు అరెస్టు చేసి ఎక్కడ ఉంచారో కుటుంబ సభ్యులకు సైతం చెప్పడం లేదన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోని న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. గత 30 సంవ్వస్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలపై ఫారెస్ట్ అధికారులు కక్ష పూరీతంగా వ్యవరిస్తున్నారని, గత సంవ్వస్సరం కూడా రిజర్వ్ టైగర్ జోన్ పేరుతో ఆసిఫాబాద్ జిల్లాలో వందల ఆదివాసీ గ్రామాలను తరలించే ప్రయత్నం చేసారని అప్పుడు సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించ డం జరిగిందన్నారు. ఆదివాసుల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు.గ్రామస్తులు మాట్లాడుతూ గత రెండు నెలల ముందే అధికారులు హద్దులు చూపించి మళ్ళీ తమ భూముల్లో వచ్చి ఆదివాసులకు చిచ్చు పెడ్తున్నారని పివో దృష్టికి తీసుకెళ్లారు. దింతో సానుకూలంగా స్పందించిన పివో అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## గంజాయి, మద్యం అమ్మితే కఠిన చర్యలు

**జిల్లా ఏఎస్పీ రిక్విశాయి**



**నేరడిగొండ, జూన్ 17( ప్రజా జ్యోతి)**మండలంలోని కుమారి గ్రామంలో బుధవారం జిల్లా అడిషనల్ ఎస్పీ (ఏఎస్పీ) రిక్విశాయి పర్యటించారు. స్థానిక ఎస్సై ఇమ్రాన్‌తో కలిసి ఆయన గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. గ్రామంలో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

**అండర్ బ్రిడ్జి సమస్యను వివరించిన గ్రామస్తులు:**

సమావేశం అనంతరం కుమారి గ్రామస్తులు కుప్టి నేషనల్ హైవే-44 వద్ద గల అండర్ బ్రిడ్జి సమస్యను ఏఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అండర్ బ్రిడ్జి ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారిందని, వర్షం పడితే నీరు నిలిచి దాటలేని పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఏఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందులను వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఉచిత కందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, జూన్ 17 (ప్రజా జ్యోతి):** రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం నేరడిగొండ మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత కందుల విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్, రైతులకు ఉచిత విత్తనాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రైతులతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. రైతులు ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన విత్తనాలను సద్వినియోగం చేసుకొని, అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, ఎమ్మెల్యే అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యవసాయ కూలి మృతి



**నేరడిగొండ, జూన్ 17 (ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో బుధవారం ఒక వ్యవసాయ కూలి ఆకస్మాత్తుగా గుండెపోటు, ఫిట్స్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నేరడిగొండ మండలంలోని లకంపూర్ గ్రామానికి చెందిన ఆత్రం లక్ష్మణ్ (38) వ్యవసాయ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చాడు.ఈ క్రమంలో స్థానిక ఒక చికెన్ షాప్ వద్ద కూర్చుని ఉండగా, ఒక్కసారిగా ఆయనకు తీవ్రమైన గుండెపోటుతో పాటు ఫిట్స్ వచ్చాయి. దీంతో లక్ష్మణ్ అక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించే లోపే ఆయన ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరీక్షలు పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేతికి అందివచ్చిన యజమాని ఆకస్మాత్తుగా మృతి చెందడంతో లకంపూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## నూతన జిల్లా మైనార్టీ సెల్ చై ర్మన్ సయ్యద్ షాహిద్ అలీని సన్మానించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణా కర్



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా మైనార్టీ సె ల్ చైర్మన్ గా నూతనంగా ని యమితులైన సయ్యద్ షాహి ద్ అలీని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ప్రధా న కార్యదర్శి మల్యాల కరుణా కర్ ఘనంగా శాలువాతో స న్మానించి అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా మల్యాల కరుణాకర్ మాట్లాడు తూ మైనార్టీ వర్గాల అభివృ ద్ధి,సంక్షేమం కోసం పార్టీ అధి ష్టానం సయ్యద్ షాహిద్ అలీకి బాధ్యతలు అప్పగించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ పథకాలు ప్రతి అర్హుడైన మైనార్టీ కుటుంబానికి చేరేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అ ధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మార్గదర్శకత్వంలో పార్టీ సి ద్ధాంతాల ను ప్రజల్లోకి తీసు కెళ్లడంలో, మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో సయ్యద్ షాహిద్ అలీ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ బో ర్డు సభ్యులు బెజ్జంకి అనిల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గోలి సంజయ్, జిల్లా నాయకులు పి. విశాల్, టౌన్ ప్రెసిడెంట్ కీ సర్ పాషా, సేవాదళ్ వైస్ ప్రెసి డెంట్ అఫ్సర్ ఖాన్, మాజీ కౌ న్సిలర్లు ముర్తుజా, అశోక్ గౌడ్, మునీర్ హమీద్, రెజ్వాన్ తదితర నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్‌పై దౌర్జన్యం, బెదిరింపులు

**ముగ్గురి పై కేసు నమోదు**

**1 టౌన్ సీఐ బి సునీల్ కుమార్**




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ కు చెందిన ఓ ప్ర ముఖ డాక్టర్ పై దౌర్జన్యం, బెది రింపులు లకు పాల్పడ్డ నలు గురిని పై కేసు నమోదు చేసి నట్లు వన్ టౌన్ సిఐడి సునీల్ కుమార్ తెలిపారు. ఎ1) రాజ న్న - ఎమ్మార్పీఎస్ నాయకు డు, ఎ 2 అగ్గిమల్ల గణేష్ - డీ ఎస్పీ పార్టీ నాయకుడు, ఎ3) మల్లేష్ - స్థానిక వ్యక్తి లో పై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పె క్టర్ బి సునీల్ కు మార్ లపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. సోమవారం రాత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భుక్తాపూర్‌కు చెందిన డాక్టర్ శ్యామల రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసున మోదు చేయడం జరిగిందని సిఐ సునీల్ కుమార్ తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, మాం డగాడ గ్రామానికి చెందిన వా ణిశ్రీ అనే గర్భిణి మహిళ గత 8వ తేదీన సాయంత్రం 4.30 గంటలకు ప్రసవ నొప్పులతో శ్రీరామ నర్సింగ్ హోమ్‌లో చేరగా, వైద్య పరీక్షల అనంతరం పిఐఎచ్, పిండం ఇరుక్కు పోయిన పరిస్థితి ఉన్నట్లు గుర్తించి అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స అనంతరం రోగికి ఆకస్మికంగా శ్వాసకోశ సమస్యలు, గుండె సంబంధిత ఇ బ్బందులు తలెత్తడంతో వెంటిలేటర్ సదుపాయం కలిగిన ఆసుపత్రికి గత9 వ తేదీన రాత్రి 9.30 గంటలకు తరలించగా, మెరుగైన వైద్యం కోసం 11వ తేదీన నాగ్‌పూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేసి నట్లు పేర్కొన్నారు. అయితే 15వ తేదీన ఉదయం 10.30 గంటల సమయంలో రోగి బంధువులు, ఇతర వ్యక్తులు కలిపి సుమారు 50 మంది ఆసు పత్రి లోకి చొరబడి డాక్టర్ చాంబర్‌లోకి వెళ్లి దుర్భాష లాడడం, వైద్య ఖర్చులు భ రించాలని ఒత్తిడి చేయడం, ఆసుపత్రిని ధ్వంసం చేస్తామని, రోగికి ఏదైనా జరిగితే మృ తదేహాన్ని ఆసుపత్రి వద్దకు తీసుకొచ్చి ఆందోళన చేస్తా మని బెదిరించినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎమ్మార్పీఎస్ నాయకుడు రాజన్న, డీఎస్పీ పార్టీ నాయ కుడు అగ్గిమల్ల గణేష్, మల్లే ష్, వీరితో పాటు మరికొందరు కలిసి డాక్టర్ ను బెదిరించి, మానసిక వేదనకు గురిచేసి నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు వన్ టౌ న్ పోలీస్ స్టేషన్‌లో కేసున మోదు చేసి దర్యాప్తు చేపట్టి నట్లు తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, ఆసు పత్రుల్లో విధులునిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడడం చట్ట రీత్యా నేరమని, ఇటు వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని వన్ టౌన్ సీఐ బి. సునీ ల్ కుమార్ తెలిపారు.

# డిపిఎం లంక సుగంధ రాఘ వుల సేవలు మరువలేనివి

## డిఆర్ డి ఒ ఏపీడి గోవిందరావు



**బోథ్, జూన్ 17, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ లొ 2001 సం లొ కమ్యూనిటీ కోఆర్డినేట ర్ గా విధుల్లో చేరి అంచెలం చెలుగా కష్టపడుతూ గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద, పేద గిరిజన మహిళా సంఘాలను మహిళలను ప్రభుత్వపరంగా సెర్ప్ సంస్థ ద్వారా అమలవు తున్న పథకాలను గ్రామీణ మహిళలకు దరికి చేర్పించడంలో సుగంధ చేసిన సేవలు ఎప్పటి కీ మరువలేనివి గ్రామీణాభి వృద్ధి సంస్థ అడిషనల్ డి ఆర్ డి ఓ జాదవ్ గోవిందరావు అ న్నారు. బుధవారం బోథ్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో క్లస్టర్ పరిధిలోని నేరేడిగొండ, బోథ్ మండలాలలో ఏపి ఎం, సీసీలకు, వివోఏలకు క్ల స్టర్ స్థాయిలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అమలు చే స్తున్న పథకాల లక్ష్యాల సాధన కోసం ఏర్పాటు క్లస్టర్ స్థాయి సమావేశానికి హాజరైన డి పిఎం లంక సుగంధ రాఘవులు గత 26 సంవత్సరాలుగా గ్రామీణ అభివృద్ధి సంస్థలు నీతి నిజాయితీకి మారు పేరుగా గ్రామీణ ప్రాంతాలలో 26 సంవత్సరాలుగా అమలు అవుతున్న పథకాలను గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల మహిళలకు సంక్షేమ పథకా లు అందించిన ఘనతలంక సుగంధ రాఘవులకి తగ్గిందని పలువురు డిపిఎంలు ఏపిఎంలు సిసిలు సుగంధ చేసిన సే వలను గుర్తు చేస్తూ కొనియాడారు. కమ్యూనిటీ కో ఆర్డినే టర్ గా బ్యాంకు లింకేజీ ఫైనాన్స్ ఫామ్, నాన్ ఫామ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ జిల్లాలోని అన్ని మండలాలలో ఆమె అందించిన సేవలు చిరస్మరణీ యం అని అన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాజెక్టులో స్నేహ శీలి మృదుభాషి డిపిఎంగా దొరకడం 26 సంవత్సరాలు ఆమె అందించిన సేవలకు పలువురు అభినందించారు. రాబోయే రోజులలో ఈ పేదరిక నిర్మూలన సంస్థలో డీపీ ఎం దొరకడం కష్టమని, గతా 26 సం..ఉద్యోగ వీధి నిర్వా హణలో మంచిని మంచిగా చెడుని చెడుగా ముక్కు సూ టిగా వ్యవహరించి డిపిఎం లంక సుగంధ ఈనెల 30న పదవీ విరమణ పొందనున్న సం దర్భంగా బోథ్, నేరడిగొండ మండలాల,ఎపిఎంలు సిసిలు ఆపరేటర్లు అకౌంటెంట్లు కార్యాలయ సిబ్బంది తీయటి స్వీట్ ను తినిపించి శాలువాతో సన్మానించారు. రాబోయే శేష జీవితాన్ని కుటుంబ సభ్యులకు సుఖ సంతోషాలతో మంచి ఆయుష్షుతో ఆరోగ్యంతో అష్టలక్ష్మి కటాక్షం ఆపర మేశ్వరుని ఆశీస్సులు వారి కుటుంబం పైన ఎల్లప్పుడూ ఉండాలని సుఖ శాంతులతో జీ వించాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం హేమలత, వెంకటసాయి ప్రసాద్, శోభారాణి, వకుల జ్ఞా ను, స్త్రీనిధి ఆర్ ఎంపూర్ణ చందర్, చిరంజీవి, ఏపిఎంలు గణేష్, పవర్ లీలా రాణి, సీసీలు, వివోఏలు కంప్యూటర్ ఆ పరేటర్ అశోక్, జ్యోతి వర్మ, కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉత్తమ రక్త దాతకు గవర్నర్ అవార్డు

**90 సార్లు రక్తదానం చేసిన బాల శంకర్ కృష్ణను జ్ఞాపిక తో సత్కరించి అభినందించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రపంచ రక్త దాతల దినోత్సవ వారోత్సవాలు సంద ర్భంగా బాల శంకర్ కృష్ణ ను 90 సార్లు రక్త దానం చేసిన సందర్భంగా గవర్నర్ తో రాష్ట్ర ఉత్తమ రక్త దాత సేవ పురస్కారం అందుకున్న బాల శంకర్ కృష్ణను ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా జ్ఞా పికతో సత్కరించి అభినందిం చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మోచి గల్లికి చెందిన బాల శంకర్ కృష్ణ చిరంజీవిని ఆదర్శం తీసుకోని 1996 సేవ సమితి ద్వారా రక్తదానం మొదలుకొన్న ప్రస్థానం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్గా యువజన సంఘాల జిల్లా అధ్యక్షులుగా 29 సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక కార్యక్రమం పెద్ద పీట వేస్తూ ఊపిరి పోసే దిశగా 24 గంటలు ఎక్కడ ఎవరికీ రక్తం అవసరం వచ్చినా నేనున్నాను అంటూ ముందుకొస్తారు. మనిషి పెరగడం సభ్య సమాజంలో జీవించే ఒక ఎత్తు అయితే తన జీవితాన్ని నలుగురికి ఉపయోగపడేలా చేసుకోవడం మరో ఎత్తు, కానీ ఇప్పుడు నడుస్తున్న స్వార్థ మైన సమా జంలో నిస్వార్థంగా రక్త దానంతో ముందుంటూ,రక్తం కోసం తపించే బాధితులకు పెన్నిధిగా నిలుస్తూ అవగాహన కల్పి స్తూ ఎంతో మంది యువత అతని ద్వారా రక్త దానం చేసే లా ప్రోత్సహిస్తున్నాడు. ఆపత్ కాలంలో ప్రమాదాలా బారిన, శస్త్ర చికిత్సలకు, గర్భిణీ లకు సకాలంలో స్పందించి రక్త దానం చేయడం, ఎన్నో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం, ముఖ్యంగా పోలీస్ అమర వీరుల దినోత్సవం సం దర్భంగా రక్తదాన శిబిరాలతో పాటు సమాజ సేవలో అందరి మన్ననలు అందుకొని రక్త దానం పై అవగాహనా కల్పిస్తూ ఇప్పటి వరకు 6,450 పై చీలుకు యూనిట్లు రక్తం ప్రత్యక్షంగా పరోక్షంగా ఆపత్కాలం లో అందించడం, ఎన్నో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం వల్ల పలుమార్లు జిల్లా కలెక్టర్ లతో అవార్డులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. గత సంవత్సరం జూన్ 14 న ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా రిమ్స్ ఆ డిటరియం లో బాల శంకర్ కృ ష్ణ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 89వా సారి రక్తదానం చేసి కలెక్టర్ చేతుల మీదిగా ప్రశంశా పత్రం అందుకు న్న బాల శంకర్ కృష్ణ నిస్వార్థ సేవా భావంతో అందరికి చిరుగా ఆద ర్శంగా నిలిచి 100 సార్లు రక్త దానం చేసి జిల్లా రాష్ట్ర,ప్రజల మన్ననలు అందుకోవాలని, అందరికిరక్త దానంలో ఆదర్శంగా నిలవాలని బుదవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం లోకలెక్టర్ ప్రత్యేకంగా మెమోంటోతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ సంచాలకులు జై సింగ్ రాథోడ్, యువజన సంఘాల సమితి ఉపాధ్యక్షులు, జిల్లా సమన్వయ కర్తలు, కౌన్సిర్లు మహమ్మద్ రోహిత్, బండారి సతీష్, సంజయ్, చరణ్ గౌడ్, శంకరన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మైసంపేట నిర్వాసితుల సమస్య పరిష్కారానికి కృషి ఎఫ్ డి ఓ శివకుమార్ వెల్లడి



**ఖానాపూర్ జూన్ 17( ప్రజా జ్యోతి)**ఆదివాసి గిరిజన మైసంపేట నిర్వాసితుల సమస్య శాశ్వత పరిష్కా రానికి తమ వంతు కృషి చేస్తున్నామని ఫారెస్ట్ డివి జనల్ అధికారి శివకు మార్ అన్నారు బుధవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమస్యను జటిలం చేసేందుకు కావాలనే కొందరు కల్పించుకుని ఆందోళన సృష్టిస్తున్నారని అన్నారు 20 మంది ఆ కారణంగా నిర్వాసితులు కేటాయించిన భూమిని ఆక్రమించుకొని తమదే నంటూ భీష్మించుకు కూర్చోవడం ఏమాత్రం సరికాదని అన్నారు ప్రభుత్వం క్లుప్తంగా అర్థమయ్యేలా సరిది చెప్పినప్పటికీ వారు ససేమిరా అనడంతో సమస్య మరింత జటిలంగా మారుతుందని అన్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమ వంతు క్షేత్రస్థాయిలో తమ సిబ్బంది రెవెన్యూ శాఖ పోలీస్ శాఖల సమన్వయంతో సమస్య పరిష్కారానికి కృషి జరుగుతుందన్నారు మైసంపేట నిర్వాసితుల కు ఎలాంటి సమస్య రాకుండా ప్రభుత్వం చూసుకుంటుందని ఈ సందర్భంగా శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు నిర్వాసితులు ఆందోళన పడవలసిన అవసరం లేదని అన్ని విధాలుగా ప్రభు త్వం వారికి సమకూర్చేందుకు సిద్ధంగా ఉందని సమన్వయంతో పరిష్కరించుకునేలా నిర్వాసితులు సైతం మెలగాలని

## బాసర మండల నూతన ఉపసర్పంచ్ ల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**ఉప సర్పంచ్ల మండల అధ్యక్షుడు సయ్యద్ అలీ**



**బాసర జూన్ 17 (ప్రజా జ్యోతి)**బాసర గ్రామ పంచాయతీ భవనం లో గెలిచిన అనంతరం మొదటి సమావేశం నిర్వహించిన బాసర మండల ఉపసర్పంచ్ లు....బాసర మండలం ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షుడిగా సయ్యద్ అలీ ( బాసర ఉప సర్పంచ్), ఉపాధ్యక్షుడు వాఘ్మారే విజయ్ (దొడపూర్), కోశాధికారి గా పసుపోల్ల పురుషోత్తం (ఓని), సెక్రటరీ గా తంగానే సునీల్ (బీదరెల్లి), జనరల్ సెక్రటరీ గా నాగనాథ్ కోపెలే ( కిర్గుల్ (కె) ) సభ్యులు గా మేశెట్టి పద్మిని బాయి (టాక్లి ), సర్వాదే మంజూష (సాలాపూర్), దత్తహరి పాటిల్ శిందే (లాబ్ది), ఇబిత్ కర్ నర్సుబాయి (కౌట ), సాదోల్ల చిన్న సాయిలు, ( కిర్గుల్ (బి)) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజలు నమ్మి గెలిపించినందుకు ప్రజల సేవ చేసుకుంటామని ఈ సందర్భంగా ఉప సర్పంచ్ బాసర మండల సంఘం అధ్యక్షుడు సయ్యద్ అలీ అన్నారు. మండల ఉపసర్పంచ్ లు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.....

# నకిలీ, నాణ్యతలేని విత్తనాల పై ఉక్కుపాదం

220 దుకాణాల తనిఖీ..18 మంది పై 7 కేసులు

రూ.10.20 లక్షల విలువైన 1,181 పత్తి విత్తన ప్యాకెట్లు స్వాధీనం

నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ల లైసెన్సుల రద్దు

రైతులు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో రైతాంగం ప్రస్తుతం విత్తనాలు నాటుతున్న నేపథ్యంలో నకిలీ, నాణ్యతలేని, నిషేధిత వి త్తనాల విక్రయాలను అరిక ట్టేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రైతులను మోసగించే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ముమ్మర తనిఖీలుని ర్వహిస్తున్నాయని, ఇప్పటి వరకు సుమారు 220 మంది ఎరువులు, విత్తనాల డీలర్లదు కాణాలను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. నకిలీ లేబుళ్లు, బ్యాచ్ నంబర్లు లేకుండా విక్రయాలు జరపడం, అనధికారిక, నిషేధిత విత్తనాలను విక్ర యించడం వంటి ఏడు వేర్వేరు ఘటనల్లో 18 మంది వ్య క్తులపై ఏడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తని ఖీల్లో రూ.10.20 లక్షల విలు వైన 1,181 పత్తి విత్తన ప్యాకె ట్లను స్వాధీనం చేసుకుని, వాటి నమూనాలను పరీక్షల కోసం ప్రయోగశాలలకు పంపినట్లు పేర్కొన్నారు. విత్తనాల చ ట్టం-1966, నిత్యావసర వస్తు వుల చట్టం-1955 కింద సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ విత్తన ఇ న్స్పెక్టర్లు ఇప్పటివరకు 86 విత్తన నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు వెల్లడించా రు.సబ్సిడీ ఎరువులతో ఇతర రసాయన మందులను లింక్ చేసి అధిక ధరలకు విక్రయి స్తున్న ఇంద్రవెల్లి మండలంలో ని డీలర్లకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనలు పాటించని డీలర్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి విక్రయానికి సంబంధించి లాట్ నంబర్, గడువు ముగిసే తేదీ, విత్తన రకం స్పష్టంగా ఉన్న పక్కా బిల్లును రైతులకు తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. అలాగే దుకాణాల ముందు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు, అందుబాటులో ఉన్న నిల్వల వివరాలతో బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. రైతులు కేవలం లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని, తక్కువ ధరల ఆశ చూపే అపరిచితులు, సంచార వాహనాల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ప్రతిసారి దుకాణదారుడి సంతకంతో కూడిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, పంట చేతికి వచ్చే వరకు విత్తన సంచి, ట్యాగ్, బిల్లును భద్రపరచుకోవాలని తెలిపారు. పంట నష్టపోయిన పుడు పరిహారం పొందేందుకు ఇవే కీలక ఆధారాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేని హెచ్‌టీ కాటన్ (బీటీ- 3) విత్తనాల విక్రయం, విని యోగం చట్టరీత్యా నేరమని, రైతులు ధృవీకరించిన బీటీ పత్తి విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచిం చారు. జిల్లాలో ప్రస్తుతం 7,3 5,140 పత్తి విత్తన ప్యాకెట్లు, 3,244 టన్నుల సోయా విత్తనాలు, 210 టన్నుల కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. నకిలీ లేదా నిషేధిత విత్తనాల పై సమాచారం తెలిసిన వెం టనే సమీప వ్యవసాయాధి కారి, ఏడీఏ కార్యాలయం లేదా జిల్లా వ్యవసాయ అధికారి కి 8977742856 నంబర్ ద్వారా సమాచారం అందించాలని రైతులకు పిలుపునిచ్చారు.

# సిరికొండ జొన్నల కొనుగోలు కేంద్రంపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

రైతు జొన్నలు ఇప్పటికే కొనుగోలు చేశాం

జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ మహేష్ కుమార్




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)**సిరికొండ మండల కేంద్రంలోని జొన్న మద్దతు ధర కొనుగోలు కేంద్రంలో జొన్నలు కొనుగోలు చేయలేదని, అదనపు ఖర్చు లు అడిగారని ప్రచారం జరు గుతున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని జిల్లా మేనేజర్ (మార్క్‌ఫెడ్) మహేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం డీ పీ ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. నాగురే పాండురంగ్ (48) అనే రైతు తన జొన్న పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన విషయం వాస్తవమేనని, నిబంధనల ప్రకారం ఇతర రైతుల మాదిరిగానే ఆయన సరుకును కూడా తూకం వేయడం జరిగిందన్నారు. ఈ నెల 6వ తేదీన రైతుకు చెందిన 70 బ స్తాల (35 క్వింటాళ్ళు) జొన్నల ను కొనుగోలు చేసి, సంబంధి త కొనుగోలు రశీదు (తక్పట్టి) జారీ చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం రైతు బయో మెట్రిక్ వేలిముద్రల ద్వారానే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.అయితే సరుకు లోడింగ్‌కు ముందు రైతు తన దస్తా వేజు లను కేంద్రంలో సమర్పించ కుండా తిరిగి తీసుకెళ్లారని, ఆ దస్తావేజుల పై ఉన్న లాట్ నం బర్ల ఆధారంగానే లోడింగ్ చే యడం సాధ్యమవుతుందని చెప్పారు. డాక్యుమెంట్లు తీసు కువచ్చి లోడింగ్ పూర్తి చేయా లని పలుమార్లు కోరినప్పటికీ రైతు తిరిగి కేంద్రానికి రాక పోవడంతో లోడింగ్ ప్రక్రియ పెండింగ్‌లో ఉందన్నారు. సరుకు కొనుగోలు చేయలేదని, అదనపు ఛార్జీలు వసూలు చేశారని వస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, జిల్లా మేనేజర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన రైతులు, ప్రజలను కోరారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన బోత్ ఎమ్మెల్యే



**సోనాల, జూన్ 17 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని పూల్ సింగ్ నాయక్ తండా గ్రామంలో దేవాదాయ శాఖ నిధులతో, రూ.33 లక్షల వ్యయంతో నిర్మించనున్న హనుమాన్ ఆలయ నిర్మాణ పనులకు బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇస్తూ, భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించే దిశగా, ఈ నిర్మాణం కీలకమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే మంచి విద్య అందుతుంది

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 17 ,(ప్రజాజ్యోతి ).**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొ న్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, బడికి హాజరుకాని విద్యార్థుల తల్లిదండ్రులతో మా ట్లాడి ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, అపరిశుభ్రతపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పదో తరగతి విద్యార్థుల తో ముచ్చటించిన కలెక్టర్, చదువుతో పాటు సామాజిక అంశాల పై అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు లెక్కలు చేయించి, పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీ లించి మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించా లని ఆదేశించారు.అనంతరం కుంటాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. కాలానుగుణ వ్యాధుల నేపథ్యంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం అందకూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి, చిన్నారు లతో ముచ్చటించారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న, వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ కమల్ సింగ్, ఎంపీడీఓ వనజ, మండల విద్యాధికారి ముత్యం, సర్పంచ్ గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధమైన పొలాలు... మొఖం చాటేసిన వర్షాలు....

తొలి వానల కోసం ఆకాశం వైపు ఆశగా చూస్తున్న అన్నదాతలు దుక్కులు దున్ని, విత్తనాలు సిద్ధం చేసినా ముందుకు సాగని సాగు

ఆలస్యమవుతున్న నైరుతి రుతుపవ నాలతో రైతుల్లో పెరుగుతున్న ఆందోళన నిర్మల్ జిల్లాలో వర్షాధార వ్యవసాయంపై తీవ్ర ప్రభావం

మామడ మండలం ప్రజాజ్యోతి ప్రతినిధి ఎలిగేటి వంశీ కృష్ణ నేత






**మామడ జూన్ 17 ( ప్రజా జ్యోతి)** "రైతు కళ్లలో ఆశ... ఆకాశం లో మేఘాల కోసం ఎదురుచూపు" అన్న పరిస్థితి ప్రస్తుతం ఆదిలా బాద్, నిర్మల్ జిల్లాలో కనిపిస్తోంది. వానాకాలం ప్రారంభమైనా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాగుకు సిద్ధమైన పొలాలు వర్షపు చినుకుల కోసం ఎదురు చూస్తుండగా, రైతుల ఆశలు మాత్రం ఆకాశానికే పరిమితమవుతున్నాయి. నైరుతి రుతుపవనాల ప్రభావం మందగించడంతో జిల్లాలో వ్యవ సాయ కార్యకలాపాలు ఆశించిన వేగంతో ముందుకు సాగడం లేదు.

**సిద్ధమైన పొలాలు... మొదలుకాని సాగు:**

జిల్లాలోని మామడ, లక్ష్మణ్ చందా, సోన్, ఖానాపూర్, కనకాపూర్, పెంబి, తదితర మండలాల్లో రైతులు ఇప్పటికే పొలాలను దున్ని సాగుకు సిద్ధం చేశారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో విత్తనాలు వేయాలా? ఇంకొన్ని రోజులు వేచి చూడాలా? అనేసందిగ్ధంలో ఉన్నారు.ప్రత్యేకించి వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, సోయాబీన్ సాగు చేసే రైతులు వర్షాల ఆలస్యంతో తీవ్ర ఆందోళనచెందుతు న్నారు.

**అప్పులు చేసి పెట్టుబడులు... చేతిలో ఆందోళన:**

ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా రైతులు అప్పులు చేసి విత్త నాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేశారు. ట్రాక్టర్లతో దుక్కులు దున్నించి పొలాలను సిద్ధం చేశారు. కానీ వర్షాలు కురవకపోవ దంతో పెట్టుబడులు పెట్టిన రైతులు ఆందోళనలో ఉన్నారు. "పొలం సిద్ధంగా ఉంది... విత్తవం సిద్ధంగా ఉంది... కా నీ వాన మాత్రం రావడం లేదు" అంటూ పలువురు రైతులు అవే దన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని రోజులు వర్షాలు ఆలస్యమైతే సా గు కాలం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు..

**చెరువుల్లో నీటి నిల్వలు:**

ఆందోళనకరం జిల్లాలోని అనేక చెరువులు, కుంటలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండలేదు. గత వేసవిలో తీవ్ర ఎండల కారణంగా నీటి మట్టాలు పడిపోవడంతో ప్రస్తుతం సాగునీటి పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. వర్షాలు లేకపో వడంతో భూగర్భ జలాల పునరు ద్ధరణ కూడా జరగడం లేదు.ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన మండలాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారు తోంది.

**నైరుతి రుతుపవనాల కోసం ఎదురుచూపు**

సాధారణంగా జూన్ మొదటి లేదా రెండో వారంలో జిల్లాలో వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. కానీ ఈసారి నైరుతి రుతుపవనాలు ఆశించిన స్థాయిలో చురుకుగా లేకపోవ దంతో వర్షాలు అలస్యమవుతున్నాయి. దీంతో రైతులు ప్రతిరోజూ వాతావరణ పరిస్థితులను గమనిస్తూ ఆశగా ఎదురుచూస్తున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రానున్న రోజుల్లో వర్షాలు కురిసేఅవ కాశం ఉన్నప్పటికీ, రైతులు మాత్రం త్వరగా వర్షాలు కురవాలని కోరుకుం టున్నారు.

**వ్యవసాయ శాఖ అప్రమత్తం**

ప్రస్తుత పరిస్థితులను వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పరిశీలి స్తున్నారు. రైతులు తొందరపడి విత్త నాలు వేయకుండా స్థానిక వాతావ రణ పరిస్థితులను గమనించి నిర్ణయం తీసుకోవా లని సూచిస్తు న్నారు. వర్షాలు స్థిరంగా కురిసిన తర్వాతే పూర్తి స్థాయి విత్తనాలు వేయడం మంచిదని నిపుణులు సూచి స్తున్నారు.

**మేఘాల కోసం ఎదురు చూపు**

ఒకవైపు ఎండల తీవ్రత, మరోవైపు అలస్యమవుతున్న వర్షాలు... ఈ రెండు కారణాలతో జిల్లాలోని రైతాంగం ఆందోళనలో ఉంది. పొలాలు సిద్ధంగా ఉన్నాయి... నాగళ్లు సిద్ధంగా ఉన్నాయి... విత్తనాలు గోదా ముల్లో సిద్ధంగా ఉన్నాయి... కానీ ప్రకృతి కరుణ కోసం రైతు కళ్లు మాత్రం ఇంకా ఆకాశం వైపే చూస్తు న్నాయి. వాన చినుకులు పడితేనే పొలాల్లో పచ్చదనం పరుస్తుంది... రైతు ముఖంలో చిరునవ్వు వికసి స్తుంది. అప్పటి వరకు నిర్మల్. జిల్లాలో అన్నదాతల నిరీక్షణ కొనసా గుతూనే ఉండనుంది.

## నిర్ణీత గడువులోగా వంద శాతం ఈ కేవైసీ పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 17 ,( ప్రజాజ్యోతి )నిర్ణీత గడువులోగా వంద శాతం ఈ-కేవైసీ పూర్తి చేయాలని జిల్లా అద నపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ ఆదేశించారు. జిల్లా లో ఎల్‌పీజీ వినియోగదారుల ఈ-కేవైసీ ప్రక్రియ నిర్వహణపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సంబంధిత అధికారు లు, ఎల్పీజీ సరఫరాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30వ తేదీలోగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు పూర్తిచేసిన ఈ-కేవైసీ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయని వినియోగదారులను గుర్తించి వారి కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచించారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఎస్ఎం ఎస్ ల ద్వారా వినియోగదారులకు తెలియజేయాలన్నారు. ప్రతి వినియోగదారుడు సులభంగా ఈ-కేవైసీ చేయించుకునేలా వీలు కల్పించాలని పేర్కొన్నారు.నిర్ణీత గడువు తేదీ లోపు ప్రక్రియను పూర్తి చేయని ఎల్పీజీ సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, ఎల్పీజీ డీలర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపక్క తాండలో ఎమ్మెల్యే పరామర్శ



సోనాల, జూన్ 17 ( ప్రజాజ్యోతి ):సోనాల మండలంలోని గుట్టపక్క తండా గ్రామానికి చెందిన పవార్ జవర్ సింగ్ ఇటీవలే నిర్మల్ వద్ద ప్రమాదవశత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో సజీవ దహనం అయిన పవార్ జావర్ సింగ్ కుటుంబ సభ్యులను, ఈ రోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేలు ఆర్థిక సాయం అందించిన బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. వీరితో పాటు మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్ స్వామి, సుధీర్ రెడ్డి, చిన్నయ్య, అభిలాష్ తదితరులు ఉన్నారు.

## బి ఎల్ ఓ ల కి శిక్షణ



లక్ష్మణ చాంద, జూన్ 18 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రోజున బిఎల్ ఓ లకి మాస్టర్ ట్రైనర్ వినోద్ ఎస్ ఐ ఆర్ ఇంటి ఇంటి సర్వే గురించి శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఆర్ ఐ నరేందర్, సూపర్వైజర్లు నరేష్, సాగర్, రవి, మండల జీపీవోలు బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న

**లోకేశ్వరం జూన్ 17( ప్రజా జ్యోతి)** వర్షాకాలంలో సీజన వ్యాధులు దరిచేరకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సర్పంచ్ దడిగ జయలలిత భోజన్న అన్నారు బుధవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డ్ మెంబర్లతో కలిసి సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలం లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లుకోవాలని సూచించారు ఎప్పటికప్పుడు డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలని పంచాయతీ



కార్యదర్శిని ఆదేశించారు ఆయా వార్డుల్లో ఉన్న సమస్యలను ఎప్పటి కప్పుడు పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని వార్డ్ మెంబర్లను కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ఉప సర్పంచ్ కందెల సాయినాథ్ కారోబార్ సతీష్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 17, (ప్రజా జ్యోతి)** సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అం దించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా వైద్యాధి కారులను ఆదే శించారు. బుధవారం కలెక్టరే ట్ సమావేశ మందిరంలో జిల్లాలో "స్టాప్ డయేరియా క్యాంపెయిన్--2026", "జాతీయ రోగనిరోధక దినోత్సవం" కార్యక్రమాల నిర్వహణ, ఇత ర అంశాలపై సంబంధిత శాఖల సమన్వయ కమిటీ, జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశాలు ఆయన నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ, జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా జాతీయ పొగాకు నియంత్రణ చట్టాలను కఠినం గా అమలు చేయాలని, స్టాప్ డయేరియా, పల్స్ పోలియో వంటి కార్యక్రమాలను పక డ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నే పథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం అంతా పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా వర్షాకాల సంసిద్ధతపై ఐదు కీలక ఆదేశాలను జారీ చేశారు. మారు మూల ప్రాంతాల గర్భిణీలను సకాలంలో ఆసుపత్రులకు చే ర్చేందుకు 'బర్త్ వెయిటింగ్ రూమ్స్' సిద్ధం చేయాలని, వరద ముప్పు ఉన్న 'హై-రిస్క్' గ్రామాల్లో ముందస్తుగా ప్రత్యేక వైద్య సేవలు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని స్పష్టం చే శారు. వీటితో పాటు దోమల నివారణకు ప్రతి వారం 'డ్రై డే' పాటించేలా చూడాలని, గ్రామాల్లో విస్తృతంగా 'ఫీవర్ సర్వే' నిర్వహించాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుప త్రుల్లో అవసరమైన 'మందులను' కొరత లేకుండా ముందస్తు గానే నిల్వ ఉంచాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీ సర్లతో కలిసి సీజనల్ వ్యాధుల నివారణ, మాతృ-శిశు ఆరోగ్యం, టీబీ నిర్మూలన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ సాధన, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మనోహర్, టిబి పర్యవేక్షణ అధికారి సుమలత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఉప సర్పంచ్ ల పోరం జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన పొద్దుటూరి సంపత్ రెడ్డి



**మామడ జూన్ 18 (ప్రజా జ్యోతి)** కడెం మండలం కొండుకూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ పొద్దుటూరి సంపత్ రెడ్డి ని నిర్మల్ లోని తన్వి బ్లాంకెట్ హాల్ లో జరిగిన ఉప సర్పంచ్‌ల కార్యక్రమంకి రాష్ట్ర ఉప సర్పంచ్ ల పోరం అధ్యక్షులు బొట్ల కార్తీక్ సమక్షంలో జిల్లా లోని అన్ని మండలాల ఉప సర్పంచ్ పోరం అధ్యక్షులు ఉప సర్పంచ్ లు కలిసి జిల్లా అధ్యక్షులు గా సంపత్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యాక్షులుగా గోవర్ధన ప్రవీవ్ కుమార్ ధరవత్ అశ్విన్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా గొర్రె మధు ట్రెసరర్ గా కామ్మల లక్ష్మి స్వామి ని ఎన్నికయారు నూతన కమిటీ గా ఎన్నికైన సంపత్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులకి రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ మరియు కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా లోని ఉప సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు రావాలి

జిల్లా జనరల్ సెక్రెటరీచందూరి మహేందర్

**మంచిర్యాల, 17,జూన్ ( ప్రజా జ్యోతి):**రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్ కోరారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించు కొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని లోక్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా మరియు రాష్ట్ర చైర్మన్ ఎం. దానకిషోర్ ఐఏఎస్ నిర్వహించిన ప్రెస్ మీట్‌లో పలుసూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని అన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో



ప్రజలు భాగస్వాములు అయి తమ సభ్యత్వాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవా సంస్థలు క్షయవ్యాధి (టీబీ)తో బాధపడుతున్న రోగులకు పోషకాహార కిట్లు అందించేం దుకు ముందుకు రావాలని కోరారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి అండగా నిలవవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సేవాభావం మరింత పెంపొందించడంతో పాటు ప్రజల్లో స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ చందూరి మహేందర్ తెలిపారు.

## పుస్తకాల పంపిణీ



**బోథ్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** మండలంలోని దన్నూరు బి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రావుల శంకర్ బుధవారం విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్య పుస్తకాలను అందజేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధను కనబరచడమే కాకుండా క్రమశిక్షణ పాటించేలా విద్యార్థులపై దృష్టి సారిస్తున్నట్లుగా తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మంచి శిక్షణ పొందిన ఉపాధ్యాయ బృందం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ప్రతి ఒక తల్లిదండ్రి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ మండల ఉప సర్పంచ్ ల సంఘం



**ఇచ్చోడ, జూన్ 17, (ప్రజా జ్యోతి)**ఇచ్చోడ మండల ఉప సర్పం చ్ ల సంఘం ఫోరం కార్యవ ర్గం ను ఏర్పాటు చేశారు. అ ధ్యక్షుడిగా బద్దం రామచందర్ రెడ్డి (అడిగాం కే,), ఉపాధ్య క్షు నిగా ఎస్ కె సలీం, ప్రధాన కార్యదర్శి గా సాయి చరణ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా గా య కాంబ్లే గణేష్ (ధాబా కే ) గౌరవ అధ్యక్షులు గా ఆసం మనోహర్( గేర్జమ్), కోశాధి కారి సుభాష్ పాన్ పట్టే, లను ఎన్ను కోవడం జరిగిందని అధ్యక్షుడు బద్దం రామ చందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో అబ్దుల్ అజీమ్ సిరి చెల్మ, పవర్ విజ య్ దాబా బి,ఉమాకాంత్, మట పతి జల్ధా, విఠల్ వాల్సే జున్నీ ముక్కుల రాజన్న గుండి వాగు, గ్రామాల ఉపసర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బాసరలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..



**బాసర జూన్ 17 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా బాసరలోని ఆర్జీయూకేటీ (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)లో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. కళాశాల భవనం పై నుంచి దూకినట్లు తెలుస్తోంది. ఘటనను గమనించిన కళాశాల యాజమాన్యం, సిబ్బంది వెంటనే స్పందించి విద్యార్థినిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేసినట్లు సమాచారం. ఘటనపై కళాశాల యాజమాన్యం, పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సామాన్యుని లేఖ పై స్పందించిన కమీషనర్





**మంచిర్యాలరూరల్ జూన్17(ప్రజాజ్యోతి)** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన ఆర్టీఐ సామాజిక కార్యకర్త ప్రజలకు సమాచార హక్కు చట్టం కింద సకాలంలో సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మే 7న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఈమెయిల్ ద్వారా వినతిపత్రం పంపించారు. ఈ వినతిపై స్పందించిన రాష్ట్ర సమాచార కమిషన్ బుధవారం మంచిర్యాల జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.జిల్లా భవన సముదాయాల కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు,బెల్లంపల్లి డివిజన్ అధికారులతో సమావేశమ య్యారు.ఈసందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలుపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పౌరులు సమాచార హక్కు చట్టం కింద దాఖలు చేసే దరఖాస్తులకు చట్టం నిర్దేశించిన 30రోజుల వ్యవధిలో తప్పనిసరిగా సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పాలనలో పారదర్శకత,జవాబుదారీతనానికి ప్రతీక అని పేర్కొంటూ అధికారులు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ జరిపి,త్వరితగతిన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచించినట్లు తెలిసింది.ఒక సామాజిక కార్యకర్త చేసిన విజ్ఞప్తిపై రాష్ట్ర సమాచార కమిషన్ స్వయంగా స్పందించి విచారణ చేపట్టడం పట్ల జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు పరిరక్షణకు కమిషన్ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.సామాన్య ప్రజల సమస్యలపై రాష్ట్ర సమాచార కమిషన్ స్పందించి చర్యలు తీసుకోవడం న్యాయం ఇంకా సజీవంగానే ఉందనడానికి నిదర్శనమని ప్రజలు పేర్కొంటూ కమిషన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ ఉక్కుపాదం..!

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సాగిన ఇసుక దందా బట్టబయలు**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ కొరడా ఝుళిపించింది. ఇందిరమ్మ ఇండ్లు, నేషనల్ హైవే పనుల పేరుతో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి మొత్తం 15 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ డి.ఎస్. చౌహాన్, హైదరాబాద్ రూరల్ ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు యాలాల, తాండూర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న డ్రైవర్లు, కూలీలు ట్రాక్టర్లను అక్కడికక్కడే వదిలేసి పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 9 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన అధికారులు, మిగిలిన వాహనాల యజమానులు, నిర్వాహకుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నేషనల్ హైవే పనుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తాండూర్, యాలాల మండలాల్లో గత కొంతకాలంగా విస్తృతంగా కొనసాగుతున్న ఇసుక దందాపై విజిలెన్స్ శాఖ చేపట్టిన ఈ సడెన్ ఆపరేషన్తో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

**గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హనుమకొండ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగి ప్రభుత్వంపై తిరుగుబాటు అనివార్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారం భూపోరాట కేంద్రంలో నిర్మించిన "సురవరం సుధాకర్ రెడ్డి నగర్" సిపిఐ కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత ఇల్లు లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా పేదల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో భూపోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని, పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లే తెలంగాణ విముక్తి సాధ్యమైందని, ప్రజా హక్కుల పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గుండ్లసింగారం కాలనీవాసులు ఎంతో దీక్ష, పట్టుదలతో కాలనీ నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కాలనీలో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేలా అధికారులతో, స్థానిక ఎమ్మెల్యేతో, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుడిసెవాసుల హక్కుల సాధన కోసం సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాలనీలో విద్యుత్, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్.ఎ. స్టాలిన్, జిల్లా నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, వందలాది మంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## మందమర్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జి. చందర్ విజయం

**ప్రధాన కార్యదర్శిగా ఎండి సలాముద్దీన్ ఎన్నిక**




**మందమర్రి, టౌన్ జూన్ 17 ప్రజా జ్యోతి :** మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నికలు బుధవారం ఉత్కంఠభరిత తంగా జరిగాయి. అధ్యక్ష పదవికి జి. చందర్, తెల్ల విజయ్ కుమార్, ఎండి అక్బర్ పోటీ చేయగా, క్లబ్ సభ్యులు రహస్య బ్యాలెట్ విధానంలో తమ ఓటు హక్కునువిని యోగించుకు న్నారు.మొత్తం 38 ఓట్లు పోలవగా, జి. చందర్‌కు 23 ఓట్లు, తెల్ల విజయ్ కుమార్‌కు 13 ఓట్లు, ఎండి అక్బర్‌కు 2 ఓట్లు లభించాయి. దీంతో జి. చందర్ తన సమీప ప్రత్యర్థి విజయ్ కుమార్‌పై 10 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఇతర పదవులకు జరిగిన ఎన్నిక ల్లో ప్రధాన కార్యదర్శిగా ప్రత్యర్థి అభ్యర్థులపై భారీ మెజారిటీతో ఎండి సలాముద్దీన్ విజయ ఢంక మోగించారు, కోశాధికారిగా సకినాల శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలను అడ్‌హాక్ కమిటీ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు.అనంతరం అడ్‌హాక్ కమిటీ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు బావండ్లపెల్లి శ్రీనివాస్, బొడ్డు మల్లేష్, రెహమత్ ఖాన్, ఎండి హుస్సేన్, చెట్టుపల్లి విజయ్ తదితరులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన జి. చందర్ మాట్లాడుతూ, ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించిన అడ్‌హాక్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ సభ్యుల సంక్షేమం, వృత్తి అభివృద్ధి కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేస్తుందని, జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం నూతన కమిటీ సభ్యులను అడ్‌హాక్ కమిటీ సభ్యులు, వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. అలాగే అడ్‌హాక్ కమిటీ సభ్యులను నూతన కమిటీ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చైతన్యపురిలో పోలీస్ అభ్యర్థుల మహా ధర్నా

**హైదరాబాద్ :** పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంపుతో పాటు పెండింగ్లో ఉన్న నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, 19/20 పే స్కేల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను